# నేడు గుడివాడలో అక్కినేని అంతర్జాతీయ పురస్కారాల ప్రదానోత్సవం



మాట్లాడుతున్న యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తదితరులు

**కేదారేశ్వరపేట, డిసెంబరు16 (కెఎన్ఎన్) :** అక్కినేని ఫౌండేషన్ అమెరికా ఆధ్వర్యంలో బుధవారం కృష్ణాజిల్లాలోని గుడివాడ ఏఎన్ఆర్ కళాశాలలో అక్కినేని అంతర్జాతీయ పుస్కారాల ప్రధానోత్సవం నిర్వహించనున్నట్లు అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా సంస అధ్యక్షులు, ఉపాధ్యక్షులు తోటకూర ప్రసాద్, కోండబొలు, ఎంపీ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ అక్కినేని జీవితం యువతకు స్ఫూర్తి కావాలనే లక్ష్యంతో ఆత్యంత వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లండిచారు. సామాజిక వ్యవస్థలో ఉన్న 9 రంగాల్లో లబ్ద ప్రతిష్టులైన పలువురికి అక్కినేని అంతర్జాతీయ పురస్కారాలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. పద్మభూషన్ డాక్టర్ కె.ఐ వరప్రసాద్, చట్టం, న్యాయం పరిధిలో విష్టసేవలందించిన జస్టిస్ ఎస్ పర్వతరావు, పౌరసేవల విభాగంలో ఐఏ ఎస్ అధికారి పి.సంపత్ కుమార్, విద్యారంగంలో ఎంఎస్ రాజు, తెలుగు సినిమాదర్శకుడు కె.రాఘువేంద్రరావు, సామాజిక సవలందించిన డాక్టర్ వంశీ రామరాజు, రంగస్థలం నుంచి గుమ్మడి గోపాలకృష్ణ వైద్యరంగంలో డాక్టర్ గోపీచంద్ మన్నం, యువత, క్రీడారంగంలో జ్యోతి సురేఖ వెన్నంలను ఈ పురస్కారాలకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. పద్మశ్రీ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన అక్కినేని విగ్రహాన్ని కళాశాలలో ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ వేదిక పై అక్కినేని రూపొందించిన మనిషిలో మనిషి గ్రంథావిష్కరణ చేయన్నట్లు తెలిపారు. ఈ వేదికలో అక్కినేని కుటుంబసభ్యలతోపాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు తదితర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఈ వేడుకల్లో అక్కినేని అభిమానులందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## మంత్రి రావెల, సినీ దర్శకుడు రాఘవేంద్రరావు రాక



విమానాశ్రయంలో సినీ దర్శకుడు కె రాఘవేంద్రరావు

**గన్నవరం, డిసెంబర్ 16 (కెఎన్ఎన్):** మంత్రి రావెల కిషోర్‌బాబు, సినీ దర్శకుడు కె.రాఘువేంద్రరావు మంగళవారం హైదరాబాద్ నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. మంత్రి రావెలకు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఇ.డి సత్యనారాయణ, ఎఎస్‌డబ్ల్యూఒ విజయకుమార్‌లు స్వాగతం పలికారు. సినీ దర్శకుడు కె.రాఘవేంద్రరావు, హింది అకాడమి చైర్మన్ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీనారాయణలు విజయవాడలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు గన్నవరం చేరుకున్నారు.